News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :168 | ఖమ్మం | సోమవారం, ఆగస్టు 5, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# సమన్వయమే సవాల్

## డ్రగ్స్ నియంత్రణకు కొత్త దారుల అన్వేషణ
## కేంద్ర విభాగాల భాగస్వామ్యం కోసం సంప్రదింపులు
## పట్టుబడుతున్న మత్తుమందుల విలువ నెలకు రూ.ఐదు కోట్లు

**సీకే న్యూస్ హైదరాబాద్** :రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన అన్ని కేంద్ర విభాగాలు, ఇతర రాష్ట్రాల యంత్రాంగంతో సమన్వయం చేసుకునే క్రమంలో తెలంగాణ నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో సవాళ్లు ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో ప్రతి నెలా సగటున రూ. 5 కోట్ల విలువైన డ్రగ్స్‌ను అధికారులు పట్టుకుంటున్నారు. అంటే రోజుకు సుమారు



వివరాలు 2లో..

# పెట్టుబడుల సాధన చర్చలపై ఆసక్తిగా ఉన్నా



## తెలంగాణ మరింత గొప్పగా అభివృద్ధి

**అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం**
- ప్రవాస భారతీయుల్లో గుండెల నిండా ప్రేమ, ఆప్యాయత
- న్యూయార్క్ నుంచి సీఎం రేవంత్ సందేశం
- గ్రాండ్‌వెల్‌కమ్ చెప్పిన అభిమానులు



తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకురావడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ప్రారంభమైంది. ఆదివారం అమెరికా చేరుకున్న రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారుల బృందానికి న్యూయార్క్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు, పలువురు పారిశ్రామికవేత్తలు సీఎం రేవంత్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ "కీలకమైన న్యూయార్క్ నగరం నుంచే పెట్టుబడుల సాధన పర్యటన ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నాను. ఇక్కడి మన తెలుగు సోదర సోదరీమణులు గుండెల నిండా ప్రేమ, ఆప్యాయతలతో మాకు స్వాగతం పలకడానికి విచ్చేశారు. పెట్టుబడుల సాధన కోసం చర్చలను ప్రారంభించడానికి ఆసక్తిగా ఉన్నాను. తెలంగాణను మరింత గొప్పగా అభివృద్ధి చేసుకోవడం మనందరినీ ఏకం చేసే ఒక కల. ఆ కలను సాకారం చేసుకునే దిశగా ఈ పర్యటన సఫలీకృతమవుతుందని ఆశిస్తున్నాను" అని తన సందేశంలో పేర్కొన్నారు. న్యూయార్క్ నుంచి మొదలైన ఈ పెట్టుబడుల సాధన పర్యటనలో రాబోయే 10 రోజులపాటు అమెరికా, దక్షిణ కొరియాలోని వివిధ నగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార ప్రముఖులతో సమావేశాలు, చర్చలు జరగనున్నాయి. సీఎం నాయకత్వంలోని బృందంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పలువురు ఉన్నతాధికారులు భాగమవుతారు.

## 'ఆల్ ది బెస్ట్' రేవంత్



- పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన సీఎం బృందం
- కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన వ్యవస్థను రూపొందించామన్న కేటీఆర్
- రాజకీయాలు పక్కన పెట్టి, తెలంగాణ ఫస్ట్ అనేదే తమ నినాదమని వ్యాఖ్య

# తప్పించుకునే ప్రయత్నం చేయొద్దు..

## అధికారులపై మంత్రి కోమటిరెడ్డి సీరియస్

**సీకే న్యూస్ హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఉప్పల్ ఏరియాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి ఎలివేటెడ్ కారిడార్ పనులను కోమటిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులపై మంత్రి సీరియస్ అయ్యారు. కేవలం నిర్లక్ష్యం కారణంగానే పనులు పూర్తి కాలేదని అన్నారు. 15 రోజుల్లో కల్వర్లు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ల

వివరాలు 2లో..



# 2029లోనూ మేమే వస్తాం... మీరు అక్కడే ఉంటారు

## విపక్షాలకు అమిత్ షా కౌంటర్



- ఎన్డీయే సంఖ్యాబలంపై విపక్షాల విమర్శలు
- ఎన్డీయే కూటమి ఐదేళ్లు పూర్తి చేసుకుంటుందని అమిత్ షా స్పష్టీకరణ
- మళ్లీ విపక్షంలో కూర్చునేందుకు సిద్ధంగా ఉండండి అంటూ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

**సీకే న్యూస్ హైదరాబాద్ :** వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమి గెలుస్తుందని, ఇండియా కూటమి విపక్షంలోనే కూర్చుంటుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. చండీగఢ్ లో మణిమజ్ర 24ఐ7 నీటి సరఫరా ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో అమిత్ షా ప్రసంగిస్తూ... 2029లోనూ మేమే అధికారంలోకి వస్తాం... మీరు మళ్లీ విపక్షంలోనే ఉండడానికి సిద్ధంగా ఉండండి అని వ్యాఖ్యానించారు. గత ఎన్నికలతో పోల్చితే ఇటీవలి

# మార్చి నాటికి బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

- గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని
- తాడికొండలో బేస్ బ్యాండ్ యూనిట్ ప్రారంభం
- 4,500 టవర్ల ద్వారా నాణ్యమైన 4జీ సేవలు అందిస్తామని వెల్లడి



**సీకే న్యూస్ హైదరాబాద్ :** కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు జి ల్లాలో పర్యటించారు. తాడికొండలో ఏర్పాటు చేసిన దేశీయ బేస్ బ్యాండ్ యూనిట్ ను స్థాని క ఎమ్మెల్యే శ్రావణ్ తో కలిసి

వివరాలు 2లో..

# వయనాడ్‌లో రెస్క్యూ కొనసాగుతోంది.. తవ్వినకొద్దీ శవాలే



**సీకే న్యూస్ హైదరాబాద్ :**కేరళ వయనాడ్ లో రెస్క్యూ ఆపరేషన్లు కొన సాగుతు న్నాయి. భారీ వర్షాలకు మెప్పాడి, చూరల్ మల్ ప్రాంతా ల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 350 మం దికిపైగా మర ణించగా.. మరో 2వందల మంది ఆచూకీ తెలియడం లేదు. అడవిలో ని ఓ కొండ గుహలో

వివరాలు 2లో..

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ సంచలన ఆరోపణలు



**సీకే న్యూస్ హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూదందా కొనసాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో బోనాల ఉత్సవాలకు బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం ను ఫోర్త్ సిటీగా మారుస్తామనే సర్కార్ ప్రకటన వెనుక పెద్ద భూదందా నడుస్తోంద న్నారు. కాంగ్రెస్ నేతలు వేల ఎకరాల ను ముందుగానే అగ్గువకు కొని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే భూదందాతో వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు ఫోర్త్ సిటీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని విమర్శించారు.

వివరాలు 2లో..

# పరిస్థితిలో ఏమాత్రం మార్పు రావడంలేదు

## ఏపీలో ముతాల పాలన కనిపిస్తోందన్న జగన్
## నంద్యాల జిల్లాలో నిన్న జరిగిన ఘటన, ఎన్టీఆర్ జిల్లా ఘటనే నిదర్శనమని వెల్లడి
## బాధితులకు అండగా ఉంటామని స్పష్టీకరణ

వివరాలు 2లో..



# పరిస్థితిలో ఏమాత్రం మార్పు రావడంలేదు

వైసీపీ అధ్యక్షుడు జగన్ కూటమి ప్రభుత్వంపై మరోసారి ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య ప్రభుత్వం స్థానంలో ముఠాల పాలన కనిపిస్తోందని విమర్శించారు. ఈ రెండు నెలల కాలంలో ఏపీ అంటేనే రాజకీయ హింసకు మారుపేరుగా మారిపోయిందని తెలిపారు. పరిస్థితిలో ఏమాత్రం మార్పు రావడంలేదని... ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతో జరిగే ఘటనలు, అధికారంలో తమ పార్టీ ఉందనే ధీమాతో చేస్తున్న దాడులు, రాజకీయ ప్రేరేపిత దుశ్చర్యలు రాష్ట్రంలో ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయని జగన్ ఆరోపించారు. నంద్యాల జిల్లాలో నిన్న రాత్రి జరిగిన హత్య, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన దాడి ఘటన వీటికి నిదర్శనం అని పేర్కొన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో చంద్రబాబు విఫలమయ్యారు. అందుకే తమను ఎవరూ ప్రశ్నించకూడదని, రోడ్డుపైకి రాకూడదని... ప్రజలను, వైసీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాం తులకు గురిచేయడానికి

ఇలాంటి దుర్మా ర్గాలకు పాల్పడుతున్నారు. ఈ దారుణాల్లో బాధితులుగా ఉన్నవారికి అండగా ఉంటాం, మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# సమన్వయమే సవాల్

రూ. 16 లక్షల విలువైన సరకు బయటపడుతోంది. గంజాయి వాడకం గ్రామగ్రామానికీ విస్తరిస్తే.. ఖరీదైన కొకైన్ వంటివి ద్వితీయశ్రేణి పట్టణాలకూ పాకుతున్నాయి. విదేశీ ముఠాల సభ్యులు, అంతర్రాష్ట్ర నేరగాళ్లు మూకుమ్మడిగా మత్తుమందులను తెలంగాణకు రవాణా చేస్తున్నారు. వీటి కట్టడి కోసమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోను ఏర్పాటు చేసింది. ఇది గత ఏడాది మే 31వ తేదీ నుంచి పని మొదలుపెట్టగా.. ఇప్పటి వరకు రూ.70 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుకున్నారు. 790 కేసులు నమోదు చేసి 1556 మందిని అరెస్టు చేశారు. అంతకు ముందు ఏడాది పట్టుబడిన నిందితుల సంఖ్య కంటే ఇది దాదాపు రెట్టింపు. ఎన్ని ముఠాలను పట్టుకున్నా.. సరఫరా, వినియోగం ఆగడంలేదు. ఇప్పటికీ కొత్త ముఠాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. హైదరాబాద్ పరిసరాల్లో రేవ్ పార్టీలు, డ్రగ్స్ వినియోగం జరుగుతూనే ఉన్నాయి.

**అంతర్రాష్ట్ర నేరగాళ్లే అసలు సమస్య**

అంతరాష్ట్ర నేరగాళ్లతోనే అసలు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో తిష్ఠ వేసిన వీరి సమాచారం సేకరించగలుగుతున్నా.. ఆయా రాష్ట్రాల్లో పోలీసుల సహాయ నిరాకరణ వల్ల నేరగాళ్లను కట్టడి చేయలేకపోతున్నారు. రూ.కోట్లతో ముడిపడిన వ్యాపారం కావడంతో స్మగ్లర్లు అక్కడక్కడా పోలీసులతోనూ సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకుంటారు. ఉదాహరణకు కరడు గట్టిన డ్రగ్ పెడ్లర్ ఎడ్విన్‌న్యూన్స్ గోవా కేంద్రంగా కొన్నేళ్లుగా దందా చేస్తున్నాడు. మన పోలీసులు ఎన్నిసార్లు వెళ్లినా దొరికేవాడు కాదు. దాంతో అనుమానం వచ్చి ఆరా తీయగా.. తెలంగాణ పోలీసులు ఎడ్విన్ కోసం వెళ్లిన ప్రతిసారీ ఆ సమాచారాన్ని గోవా పోలీసులు అతడికి చేరవేసేవారని తెలిసింది. చివరకు దాదాపు పదిమందితో కూడిన బృందం అతికష్టం మీద ఎడ్విన్‌ను పట్టుకుని హైదరాబాద్‌కు తీసుకొచ్చింది. అంతర్రాష్ట్ర దర్యాప్తులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించేందుకు తెలంగాణ అధికారులు ఉన్నతస్థాయిలో సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను కూడా భాగస్వాములుగా చేయాలని ప్రయత్నిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్రంలో మండలాల వారీగా గంజాయి సాగు, సరఫరాకు సంబంధించిన వివరాలు సేకరించాలని నిర్ణయించారు. ఈ దిశగా ఆబ్కారీ, రెవెన్యూ అధికారులతో త్వరలోనే సమన్వయ సమావేశం నిర్వహించబోతున్నారు.

**విదేశాలు, ఇతర రాష్ట్రాలతో లింకులు**

తెలంగాణలో వినియోగించే మత్తుమందుల్లో 90 శాతం వరకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి దిగుమతి అవుతున్నవే. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గంజాయి సాగయ్యేది.

రాష్ట్ర విభజన తర్వాత దీన్ని చాలావరకు నివారించగలిగారు. ఇప్పుడు ఎక్కువగా ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో స్థానికులు గంజాయి పండిస్తుండగా.. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్ తదితర రాష్ట్రాల దళారులు రవాణా చేస్తున్నారు. ముంబయి, బెంగళూరు, గోవా వంటి ప్రాంతాల్లో తిష్ఠ వేసిన ఆఫ్రికా దేశీయులు కొకైన్, హెరాయిన్‌లను రాష్ట్రానికి తరలిస్తున్నారు. లాటిన్ అమెరికా దేశాల్లో తయారవుతున్న సరకునూ వారు హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి సరఫరా అవుతున్న మత్తుమందులను అంతర్జాతీయ నిఘా సమాచారం ఉన్నప్పుడే కేంద్ర నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో, కస్టమ్స్ వంటి విభాగాలు పట్టుకోగలుగుతున్నాయి.

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ సంచలన ఆరోపణలు

- మొదటి పేజి తరువాయి

దీనివల్ల కాంగ్రెస్ నేతలకు తప్ప ప్రజలకు పెద్దగా ప్రయోజనం లేదని, పెద్ద ఎత్తున ఆస్తులు సంపాదించేందుకు భూ దందాను తెరపైకి తేవడమే కాకుండా మహేశ్వరం కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకుడికే భూములను సేకరించే బాధ్యతను అప్పగించారని ఆరోపించారు.

**భూమాతను భూమేతకు..**

ధరణి పేరును భూమాతగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. భూమాతను భూమేతకు ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో దేశంలోనే అతిపెద్ద స్కాం జరిగిందని, తెలంగాణ ఏర్పడిన నాటికి రాష్ట్రంలో 24 లక్షల అసైన్డ భూములుంటే నేడు ఆ భూములు ఐదు లక్షలకు ఎలా తగ్గాయన్నారు. ధరణి పేరుతో బీఆర్ఎస్ లీడర్లు భుములు దండుకున్నారని, రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వివరాలేవి? వాటిని ఎందుకని రేవంత్ సర్కారు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ధరణిని అడ్డుపెట్టుకుని దోచుకున్నారని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ విషయంపై ఎందుకు విచారణ జరిపించడం లేదు? అధికారంలోకి రాగానే ధరణిపై ఐదుగురు సభ్యులతో వేసిన కమిటీ నివేదిక ఏది? ధరణి పేరుతో దోపిడీ చేసిన దోషులెవరో ఎందుకు తేల్చడం లేదు? ధరణిపై వేసిన కమిటీ బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ నేతలు ఏ విధంగా దోచుకోవాలా? అనే అంశంపై రహస్య నివేదిక ఇచ్చినట్లు ఉందన్నారు. అందుకే ఫోర్త్ సిటీ, భూమాత పేరుతో భూములను దోచుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ధరణి భూముల అన్యాక్రాంతంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**రుణమాఫీ 18 లక్షల మంది రైతులకు మాత్రమే**

ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మండిపడ్డారు. లక్ష లోపు రుణం తీసుకున్న రైతుల సంఖ్య గత ప్రభుత్వ హయాంలోనే 36 లక్షల మంది ఉంటే.. లక్షన్నర లోపు రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య 18 లక్షలు దాటకపోవడం విడ్డూరమన్నారు. రుణమాఫీ సహా 6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఫైర్ అయ్యారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని బీజేపీ పోరుబాటకు సిద్ధమవుతోందని, ఈ మేరకు కార్యాచరణ రెడీ అవుతోందని బండి స్పష్టంచేశారు.

## ‘ఆల్ ది బెస్ట్’ రేవంత్

పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా విదేశీ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ‘ఆల్ ది బెస్ట్’ చెప్పారు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులను ట్యాగ్ చేస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. కొన్ని మీడియా సంస్థలు ఇచ్చిన సీఎం బృందం షెడ్యూల్‌ను తాను చూశానన్నారు. ఏళ్లుగా ఎంతో కష్టపడి తాము పట్టుదలతో సంబంధాలను పెంపొందించామని, ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రముఖ కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్న కంపెనీలు విస్తరణకు ఆసక్తి చూపిస్తున్నాయంటే ఇందుకు తెలంగాణ పారిశ్రామిక విధానాలు, విజయాలే నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. తాము టీఎస్-ఐపాస్ వంటి అనేక వినూత్న విధానాలు తీసుకువచ్చామని గుర్తు చేశారు. భౌతిక, సామాజిక మౌలిక సదుపాయాలలో గణనీయమైన పెట్టుబడులు పెట్టామన్నారు. గత దశాబ్దంలో, ఈ ప్రయత్నాల ఫలితంగా రూ.4,00,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించినట్లు తెలిపారు. దీంతో పాటు వివిధ రంగాల్లో 24 లక్షలకు పైగా ప్రైవేట్ రంగ ఉద్యోగాలను సృష్టించామన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి, ‘తెలంగాణ ఫస్ట్’ అనేదే తమ నినాదం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే బీఆర్ఎస్ నిర్మించిన బలమైన పునాదిని కొనసాగించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ?

## తప్పించుకునే ప్రయత్నం చేయొద్దు..

- మొదటి పేజి తరువాయి

మీద పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. 2018 నుంచి పనులు పూర్తి కాకపోవడం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవమానకరం అన్నారు. వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. తక్షణమే రోడ్ల మరమత్తులపై కూడా నివేదిక అందజేయాలని సంబంధిత శాఖా అధికారులను ఆదేశించారు. 7వ తేదీ నుంచి పనులు ప్రారంభిస్తామని ఆర్వో పుష్ప మంత్రికి వివరించారు.

# 2029లోనూ మేమే వస్తాం... మీరు అక్కడే ఉంటారు

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో ఎన్డీయే బలం తగ్గడంపై విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలకు అమిత్ షా పైవిధంగా బదులిచ్చారు. "కొన్ని సీట్లు వచ్చినందుకే గెలిచినట్టు భావించుకుంటున్నారు. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో... అంతకంటే ఎక్కువ సీట్లను బీజేపీ ఇటీవల ఎన్నికల్లో గెలుచుకుందన్న విషయం గుర్తించాలి. ప్రతిపక్ష కూటమి సాధించిన సీట్ల కంటే, ఎన్డీయే కూటమిలోని ఒక పార్టీ (బీజేపీ) సాధించిన సీట్లే ఎక్కువ అని వారికి తెలియడంలేదు. ప్రతిపక్షాలకు చెందిన మిత్రులకు ఓ విషయం చెబుతున్నాను... ఎన్డీయే సర్కారు ఐదేళ్లు పూర్తి చేసుకోవడమే కాదు... మళ్లీ అధికారంలోకి వస్తుంది. అందుకే విపక్షంలో ఉంటూ సమర్థంగా ఎలా పనిచేయాలో నేర్చుకోండి" అంటూ అమిత్ షా హితవు పలికారు. అంతేకాదు, ప్రతిపక్షాలు ఏదో మాట్లాడుతుంటాయి, అనిశ్చితి సృష్టించాలన్నదే ఆ పార్టీల ప్రయత్నం... మీరు ఆందోళన చెందవద్దు అంటూ బీజేపీ శ్రేణులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# వయనాడ్‌లో రెస్క్యూ కొనసాగుతోంది.. తవ్వినకొద్దీ శవాలే

- మొదటి పేజి తరువాయి

చిక్కుకున్న ఆదివాసీ కుటుంబాన్ని రెస్క్యూ టీంకు చెందిన నలుగురు ఆఫీసర్లు కాపాడారు. ఎనిమిది గంటల పాటు శ్రమించి క్షేమంగా తీసుకొచ్చారు. వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందన్నారు... కేంద్ర మంత్రి సురేష్ గోపి. సహాయక చర్యల తీరును ఆయన పర్యవేక్షించారు. మరోవైపు వయనాడ్ బాధితులకు సాయం చేయడానికి.. దేశ వ్యాప్తంగా పలువురు ముందుకొస్తున్నారు. తోచిన సాయం చేసి.. మానవత్వం చాటుకుంటున్నారు. మహారాష్ట్రలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. విస్తారగా కురుస్తున్న వర్షాలతో నదులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఖాడక్వాస్లా డ్యామ్ భారీగా వరద పోటెత్తుంది. గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. దీంతో ముథా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎక్తా నగర్ లోని ద్వారక బిల్డింగ్ బేస్మెంట్లోకి భారీగా వరద చేరడంతో..అందులో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు పింప్రి-చించ్వాడాలోని మోర్య గోస్వామి గణపతి ఆలయంలోకి పావన నది వరద చేరింది. దీంతో ఆలయాన్ని మూసేశారు అధికారులు. ముంబైకి నీటి సరఫరా చేసే వైతర్ణ రిజర్వాయర్ గేట్లను ఎత్తి..దిగువకు

నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. ఏక్తానగర్ వరద బాధితులను ఆదుకోవాలని సీఎం ఏక్ నాథ్ షిండేను కోరామన్నారు %వీబీ% చీఫ్ రాజ్ థాక్రే. ముతా నది ఉధృతి, రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు చుట్టూ ఉన్న చట్టవిరుద్ధమైన కార్యకాలాపా గురించి చర్చించామన్నారు. వరదల్లో మరణించిన బాధిత ఫ్యామిలీలకు 10లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు. మరోవైపు ముంబైకి ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది ఐఎండీ. రాబోయే 24గంటల్లో సిటీ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. సముద్ర తీరం వెంబడి గంటలకు 65కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు.

## సీనియర్ సిటిజన్ల దర్శనంపై వచ్చే పుకార్లను నమ్మవద్దు

- మొదటి పేజి తరువాయి

వృద్ధులకు, దివ్యాంగులకు దర్శనం కల్పిస్తామని స్పష్టం చేసింది. సీనియర్ సిటిజన్లకు సంబంధించి మూడు నెలల ముందే కోటా విడుదల చేస్తామని, ప్రతి నెల 23వ తేదీన సీనియర్ సిటిజన్ల దర్శనం టికెట్లు జారీ చేస్తామని టీటీడీ వివరించింది. వారిని ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని వెల్లడించింది.

## మధ్యప్రదేశ్‌లో విషాదం... ఆలయ గోడ కూలి 9 మంది చిన్నారుల సజీవ సమాధి

- మొదటి పేజి తరువాయి

సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులతో కలిసి సహాయ కార్యక్రమాలు చేపట్టారు. మృతి చెందిన చిన్నారులు 10 నుంచి 15 ఏళ్ల లోపు వారేనని అధికారులు తెలిపారు. చిన్నారుల మృతి తనను కలచివేసిందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ. 4 లక్షల సాయం ప్రకటించారు. రేవా జిల్లాలో ఇటీవల గోడ కూలిన ఘటనలో నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. స్కూలు నుంచి వస్తున్న 5 నుంచి ఏడేళ్ల వయసున్న చిన్నారులపై గోడ కూలడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. గోడ కూలిన ఇంటి యజమానిని పోలీసులు అరెస్ట్ చేశారు. అంతలోనే సాగర్ జిల్లాలో ఘటన జరగడం అందరినీ కలచివేసింది.

## మార్చి నాటికి బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

- మొదటి పేజి తరువాయి


ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ, వచ్చే ఏడాది మార్చి నాటికి బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు అందరికీ అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. 4,500 టవర్ల ద్వారా నాణ్యమైన 4జీ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. అతి తక్కువ ధరలకే 4జీ సేవలు అందించేందుకు కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని పెమ్మ సాని పేర్కొన్నారు. ప్రైవేటు టెలికామ్ సంస్థలు ధరలు పెంచడం వల్ల అం దరూ బీఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

## ఇది జగన్ కు హెచ్చరిక... పెద్దిరెడ్డి సహా అందరూ జైలుకే!



ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.5 లక్షల కోట్లు దోచేశారని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ఆరోపించారు. వైసీపీ నేతలు గత ఐదేళ్లలో అంతులేని అక్రమాలకు పాల్పడ్డారని, అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. జగన్ తన 60 నెలల పాలనలో ఏనాడు కూడా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇచ్చారని, సమర్థుడైన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే ఎలా ఉంటుందో నిరూపించారని ఆదినారాయణరెడ్డి కొనియాడారు. ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, సామాజిక పింఛనుదారులకు ఒకటో తేదీనే ఠంచనుగా చెల్లింపులు చేయడం చంద్రబాబు పాలనా దక్షతకు నిదర్శనం అని అభివర్ణించారు. 60 నెలల కాలంలో జగన్ బటన్ నొక్కాను అని చెప్పడమే తప్ప, చేసిన మంచి పని ఒక్కటీ లేదని విమర్శించారు. తక్కువలో తక్కువగా జగన్ రూ.2 లక్షల కోట్లు తిన్నాడని, మిగతా అందరూ కలిసి రూ.3 లక్షల కోట్ల వరకు తిన్నారని ఆదినారాయణరెడ్డి ఆరోపించారు. వైనాట్ 175 అన్నారు... 25కి 25 ఎంపీ స్థానాలు అన్నారు... మొత్తం 200 గెలుస్తామన్నారు... కానీ 200కి గాను వాళ్ల స్కోరు 15 మాత్రమే అని ఎద్దేవా చేశారు. ఈసారి మాకు 200... మీకు సున్నా అని అర్థం... ఈసారి పులివెందులలో జగన్ ను కూడా ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కొందరు జైల్లో ఉన్నారు, కొందరు బెయిల్ మీద ఉన్నారు, జగన్ మోహన్ రెడ్డి మాత్రం గాల్లో తిరుగుతున్నారు అని వ్యాఖ్యానించారు. కానీ తప్పు చేసిన వాళ్లు తప్పించుకోలేరు... పెద్దిరెడ్డి సహా అందరూ జైలుకుపోయే పరిస్థితి వచ్చింది అని స్పష్టం చేశారు. "ఫైళ్లు తగలబెడుతున్నారు... చెత్తకుండీల్లో, కాలువల్లో కూడా ఫైళ్లు దొరుకుతున్నాయి. రెయిడ్లు జరుగుతున్నాయి కదా... కొన్ని కేసులు సీఐడీ, కొన్ని కేసులు ఏసీబీ విచారిస్తున్నాయి... రూ.40 లక్షలకు మించి అవినీతి జరిగితే ఈడీ కూడా ఎంటరవుతుంది. అక్కడ కేజ్రీవాల్ సంగతి చూస్తే అందరూ జైలు పాలయ్యారు. ఇక్కడ లక్ష కోట్ల స్కాం జరిగింది. ఇక్కడ కూడా అవినీతిపరులందరూ అందరూ జైలుకు వెళ్లాల్సిందే... మిమ్మల్ని రాజకీయాల్లోనే లేకుండా చేస్తాం... మీకు ఈసారి సున్నానే... ఇది జగన్ మోహన్ రెడ్డికి హెచ్చరిక. ơ

## హైదరాబాద్ అబిడ్స్‌లో అగ్నిప్రమాదం



హైదరాబాద్ లోని అబిడ్స్?లో అగ్నిప్రమాదం జరిగింది. ఓ కమర్షియల్ కాంప్లెక్స్ రెనవేషన్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాజ్ మహల్ హెూటల్ పక్కనే ఉన్న బిల్డింగ్ లో రెనవేషన్ లో భాగంగా వెల్డింగ్ చేస్తున్నప్పుడు నిప్పు రవ్వల రాలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

దీంతో స్థానికులు భయంతో పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

# పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ముఖ్యమంత్రి



**పలమనేరు నియోజకవర్గం, ఆగస్టు 4, సి కె న్యూస్ ప్రతినిధి**
ఈరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... అమర్నాథ్ రెడ్డి తండ్రి గారు మా తండ్రిగారు మంచి మిత్రులని, నేను అమర్నాథ్ రెడ్డి అదే విధమైన స్నేహాన్ని కొనసాగిస్తున్నామని, శాసన సభ్యులుగా ఇద్దరు చాలా సంవత్సరాలు పనిచేశామని, ఆయన తెలియజేశారు.

కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... జనసేన, బిజెపి తెలుగుదేశం, కూటమిగా ఏర్పడి, ప్రజలు ఇచ్చిన అబ్సల్యూట్ మెజారిటీతో, అధికారంలోకి రావడం జరిగింది అని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 15 వేల కోట్లు ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ నుఅన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నదని తెలియజేశారు.

దేశంలోనే అతిపెద్ద మరియు గొప్ప ప్రాజెక్టు పోలవరమని, పోలవరం పూర్తయితే, 7,20,000 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు మరియు గోదావరిలో10 లక్షల ఎకరాలకు స్థిరీకరణ, కృష్ణా బేసిన్ కింద 13 లక్షల ఎకరాలకు స్థిరీకరణ. మొత్తంగా 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ మరియు 7,20,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని, అంతేకాకుండా ... 960 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే కరెంట్ యూనిట్ 10 నుండి 15 పైసలకే తయారు చేయవచ్చని , కృష్ణ వాటర్ మన రాయలసీమకు అందుతుందని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎన్నో సమస్యలు ఎదుర్కొందని, వాటన్నింటినీ కూటమి ప్రభుత్వం సమర్ధంగా సరిచేసి, పాలనను గాడిలో పెట్టి, సుపరిపాలన అందించే విధంగా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ప్రభుత్వం ఉంటుందని, ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.... కీలపట్ల దేవస్థానం టిటిడి పరిధిలో తేవడానికి కిరణ్ కుమార్ రెడ్డి పాత్ర ఎంతో ఉందని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కీలపట్ల దేవస్థానాన్ని టిడిపి పరిధిలో తేవడం జరిగిందని, ఈరోజు కీలపట్ల దేవస్థానం ఎంత అభివృద్ధి అయిందో మనమందరం చూస్తూనే ఉన్నామని, సందర్భంగా అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు.

ఈ సందర్భంగా కీలపట్లకు వెళ్లడానికి దారి సింగిల్ రోడ్డుగా ఉందని, దాన్ని డబుల్ రోడ్డు చేస్తే ఇంత ప్రాచీనమైన గుడి మరింత అభివృద్ధి చెందుతుంది అని విలేకరులు ప్రస్తావించగా..

కచ్చితంగా ఆ రోడ్డు వెడల్పు చేసే అంశాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా రెడ్డి హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్బిసి కుట్టి, ఆర్ వి బాలాజీ, గిరి తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులకు మంత్రి పొంగులేటి నివాళి



**సికే న్యూస్ ప్రతినిధి,తల్లాడ:** ఇటీవల అనారోగ్యంతో సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రాణాలొదలగా.. అది తట్టుకోలేక ఆయన సతీమణి ప్రేమలత హఠాన్మరణం చెందడంతో.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం బిల్లుపాడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఘన నివాళు లర్పించారు. ఆ దంపతుల చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ.. తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి.. ధైర్యం చెప్పారు.
నారాయణపురం గ్రామంలో..: రెడ్డెం వీర నరసింహారెడ్డి నివాసానికి వెళ్లి.. ఆయన చిత్రపటం వద్ద మంత్రి పొంగులేటి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మట్టా దయానంద్, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు రఘుపతి రెడ్డి, కాప సుధాకర్, రాయల రాము, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, యేర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, జనార్దన్ రెడ్డి, తూము వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫాను ఓదార్చిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** కాంగ్రెస్ జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ ముస్తఫా తండ్రి ఘని అనారోగ్యంతో ఆదివారం ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందగా.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొ%శీ%గులేటి శ్రీనివాసరెడ్డి ముస్తఫా ను ఓదార్చారు. హాస్పిటల్ కు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముస్తఫా, ఆయన సతీమణి, కార్పొరేటర్ రఫీదా బేగం కు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, మియా భాయ్, యువజన నాయకులు ఉత్తేజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన చేపట్టిన తర్వాతనే ఎస్సీ ల వర్గీకరణ చేయాలి



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 04:**ఆలేరు నియోజకవర్గ కేంద్రం లో ఎస్సీ 57 కులాల ముఖ్య నాయకులు సమావేశం ఆదివారం రోజు జరిగింది.సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఎస్సీ 57 కులాలు స్వాగతిస్తున్నాయి.అలాగే తెలంగాణలోని ఎస్సీ జాబితాలో ఉన్న 59 కులాలలో స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రెండు మెజారిటీ కులాలు మాత్రమే లాభపడ్డాయి.మిగతా 57 కులాలు ఎలాంటి ఆర్థిక స్వాలంబన కానీ రిజర్వేషన్ ఫలాలు గాని ఇప్పటివరకు పొందలేకపోయినాయి.కావున తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ల కుల గణన చేపట్టి ఎస్సీలలో పూర్తిగా వెనుకబడిన 57 కులాలకు రిజర్వేషన్ కేటగిరీలోని ఎస్సీ-ఎ గాని ఎస్ సి-బి లో గాని చోటు కల్పించాలి అని మోస్ట్ బ్యాక్వర్డ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు (బందెల విష్ణుమూర్తి మదాసి కురువ) డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ జాబితాలోని ఇతర కులాలకు ఆర్డీవో కలెక్టర్ కాకుండా తహసిల్దార్ స్థాయిలోనే కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సంయుక్త కార్యదర్శి బెదరకోట దుర్గేష్ మోచి,దర్శనం శ్రీను మాస్తిన్, దర్శనం నర్సింలు మాస్తిన్, చంద్రగిరి లింగం మోచి, అలిసేరి వెంకటేష్ మోచి,బెదరకోట రమేష్ మోచి,అలిసేరి అశోక్ మోచి, దర్శనం సాంబయ్య మాస్తిన్ తదితరులు పాల్గొన్నారు..

## పేద కుటుంబానికి సహాయం చేసిన మాజీ ఎంపీటీసీ అయిత .వెంకట లక్ష్మి, రఘురాములు



**సీ కే న్యూస్ ఆగస్టు 05 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో బుడగ జంగాల కాలనీలో విభూతి రాములమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన అయిత వెంకటలక్ష్మి రఘురాంలు పరంజ్యోతి తన వంతుగా 50 కేజీల రైస్ ని అందజేశారు
ఈ కార్యక్రమంలో అయితా రఘు రాములు గోపాల్ ఎర్ర యాదగిరి బక్క దశరథ తదితరులు పాల్గొన్నారు

## 18 మందికి ఇళ్ల పట్టాలు అందజేత

**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్:** మండలంలోని పోలేపల్లి లో చాలా ఏళ్ళ క్రితం డబల్ బెడ్రూం గ్రహాలు పొందిన పేదలకు ఇంతవరకు పట్టాలు దక్కకపోవడంతో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో వాటిని మంజూరు చేయించారు. ఈ క్రమంలో ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి 18 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారంతా మంత్రికి కృతజ్ఞతలు తెలిపి.. ఆనందం వ్యక్తం చేశారు.



## సర్కార్ వైఫల్యమే విషజ్వరాల వ్యాప్తికి కారణం.



● భాస్కర్ణి వీరంరాజు.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ప్రబలిన సీజనల్ వ్యాధుల కారణంగా వేంసూర్ గ్రామంలో అనారోగ్యం పాలై విషజ్వరాలతో హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్న కుటుంబాలను భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు వేంసూర్ మండల అధ్యక్షులు పర్సా రాంబాబు మండల నాయకులతో కలిసి పరామర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందస్తు చర్యలను వివరించారు. వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలుతాయని ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైన కారణంగా సీజనల్ వ్యాధులతో మండలంలోని మర్లపాడు, కందుకూరు, వెంకటాపురం తదితర గ్రామాలలో అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటికొక వ్యక్తి విష జ్వరాల బారిన పడుతున్నారని గ్రామంలో సరైన పారిశుధ్య నిర్వహణ లోపమే దీనికి కారణమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ నిధులను దొడ్డిదారిన మళ్లించి సర్పంచులను, సెక్రటరీలను ఆర్థికంగా దెబ్బతీసినదని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వారి పెండింగ్ బిల్లులు చెల్లించకపోగా తమ బిల్లులు చెల్లించమని మొరపెట్టుకున్న సర్పంచ్ లను అక్రమ అరెస్టు చేయటం దుర్మార్గమని, సర్పంచులు పరిపాలన లేకపోవడంతో గ్రామ కార్యదర్శులు వారి సొంత నిధులను వెచ్చించి పరిశుధ్య కార్యక్రమాలు కొంతవరకు నిర్వహించినప్పటికీ రుణభారంతో వారు సైతం కొన్ని చోట్ల చేతులెత్తేయడం జరుగుతున్నదని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక్కో పంచాయితీకి 5 నుంచి 10 లక్షల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేసి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, సర్పంచ్ లు, సెక్రటరీలకు రావలసిన బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వేంసూర్ వైద్య కార్యాలయాన్ని సందర్శించి అందుబాటులో వున్న వైద్య అధికారితో గ్రామాలలో తీసుకుంటున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా జిల్లా కార్యదర్శి పాలా నాగ సురేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కిన్నెర మహేష్, జొన్న గడ్డల నవీన్, వెంకటరెడ్డి, ఉబ్బల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న పూసం రవి కుమారి ....

● పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 04,**స్థానిక భద్రాచలం నన్నపనేని జడ్పీ హైస్కూల్లో నందు వరద బాధితులైన అశోక్ నగర్ కొత్త కాలనీ వాసులైన బాధితుల కుటుంబాల్లో ఉన్న చిన్న పిల్లలకు మానవత దృక్పథం తో పూసం రవి కుమారి మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి ప్రభుత్వం మధ్యాహ్న భోజన సదుపాయం అందించక పోవడంతో తమకున్న దాంట్లో చిన్న పిల్లల ఆకలి తీర్చేందుకు యాపిల్, అరటిపండు, బ్రెడ్ ఇచ్చి మాతృత్వాన్ని చాటుకున్నారని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మకి వెంకటేశ్వర్లు అన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వరద బాధితుల అండగా ఉండి వారి కుటుంబాల ను ఆర్థిక సహాయం చేసే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పూసం రవి కుమారి అందరూ మానవత్వాన్ని చాటి వరద బాధితులకు అండగా నిలవాలని కోరారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు, ఆగస్టు 4, సి కె న్యూస్.** పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలంలోని, శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాలలో వారు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం తెలియజేయడంతో పాటు, పూజల అనంతరం ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాద్ రెడ్డి మాట్లాడుతూ...ఆ అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు విరివిగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ.... సుఖసంతోషాలతో అన్ని రంగాలలో రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ నాయకులు ఆర్వీ బాలాజీ, ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు,లోకేష్, వెంకట్రమణ, సుదర్శన్, విజయ్, మురళీ, మోహన్ తదితరులు ఉన్నారు.

## ధర్మసాగర్ గ్రామ పంచాయతీ సిబ్బంది మోరీలను శుభ్రపరచడం లేదు .

**ఖసీకే న్యూస్ ఆగస్టు 4 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం:**స్థానిక ధర్మసాగర్ గ్రామం లోని ఎస్సీ బిసి కాలనీ లో బొడ్డు క్రాంతి, బక్కన్న ఆధ్వర్యంలో యువత సాంఘిక సేవ కార్యక్రమాలలో పాల్పంచుకున్నారు. ప్రజలు మురికి కాల్వలను శుభ్రపరచమని ధర్మసాగర్ గ్రామపంచాయతీ లో ఉన్న అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన ఆ అధికారులు పట్టించుకోకపోవడం లేదని, ఎస్సీ ,బిసి కాలనీలో ఉన్నటువంటి యువకులు ఆ మురికి కాలువలను శుభ్రపరచుకొని రోడ్లమీదకి వెళ్లేటువంటి నీరును తిరిగి డ్రైనేజీ నుండి పోయేటట్లుగా చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.బొడ్డు క్రాంతి రాందేవ్ (భక్కన్న), బొడ్డు తరుణ్, చిలుక సన్నీ ,చింటూ సుదీప్, బన్నీ ,మహేష్ మారపాక విజయ్ జానీ.



# ఇక నుంచి వేగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

- జాప్యం లేకుండా చర్యలు చేపడతాం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో 201మందికి రూ.84.53లక్షల మేరకు లబ్ధి



**సికె న్యూస్ ప్రతినిధి ,కూసుమంచి/నేలకొండపల్లి:** పేదల ఆరోగ్య భద్రతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో 140మందికి రూ.38.33లక్షలు, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో 161మందికి రూ.46.20లక్షలు మొత్తం రూ.84.53లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తమ ప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే ఆరోగ్యశ్రీని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇంకా ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసాను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పేదల వైద్యానికి కూడా దబ్బులు వెచ్చించలేదని, తాము నిధులు కేటాయించి మంజూరు చేయిస్తున్నామని అన్నారు. ఇకపై జాప్యం నెలకొనకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కులను రోగి దరఖాస్తు చేసుకున్న నెలరోజుల్లోపే చెక్కు మంజూరయ్యేలా ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు.

**విపక్షానిది అవివేకం..**

కాంగ్రెస్ వచ్చింది నీటి, కరెంట్ కష్టాలు వచ్చాయంటూ విపక్ష బీఆర్ఎస్ నాయకులు విమర్శించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులన్నీ నిండాయన్న సంగతి గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. కరెంట్ కోతల ఊసే లేకుండా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో.. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కూసుమంచి, నేలకొండపల్లి ఎంపీపీలు బాణోతు శ్రీనివాస్, వజ్జా రమ్య, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు శాఖమూరి రమేష్, మంకెన వాసు, కొడాలి గోవిందరావు, ఎంపీటీసీ వంగూరి ఉష, చంద్రశేఖర్, బోయిన వేణు, పెంద్ర అంజయ్య, రాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఎంపీపీ శ్రీనివాస్ నాయక్ కు ఘన సన్మానం..



**సికె న్యూస్ ప్రతినిధి :**కూసుమంచి ఎంపీపీగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ కు మండల పరిషత్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. తన నాయకత్వం లో అందరూ మంచిగా తమ విధులు నిర్వహించామని కూసుమంచి మండల నాయకులు, అధికారులు,ప్రజలు అభినందిస్తున్నారు.కావున ఈ సన్మాన కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, అభిమానులు,ప్రజలు అధిక మొత్తంలో పాల్గొని ఈ సన్మాన సభను విజయవంతం చేయగలరని కోరారు.

## డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను వెంటనే ఆమోదించాలి



**సీకే న్యూస్, నల్గొండ :** నల్లగొండ జిల్లాలో చాను పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని లిసిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఆదివారం రోజున కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో డిండి ఎత్తిపోతల పథకం డి పి ఆర్ వెంటనే అమలు చేయాలని ఈనెల 9న నల్లగొండలో జరుగు జిల్లా సదస్సు జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు.
ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్ రిజర్వాయర్ పనులు నిధుల కేటాయింపు విషయములో నిర్లక్ష్యం చేస్తే , ప్రజల నుండి తిరుగుబాటు ఎదురుకోవలసిన పరిస్థితి వస్తుందని తెలిపారు వెంటనే ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టు చేయడానికి కావలసిన ఏదైనా కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న నల్లగొండలో ప్రాజెక్టుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సులో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు
ఈ సమావేశంలో లిసిపిఎం చింతపల్లి మండల కార్యదర్శి వుడుగుండ్ల రాములు ఎల్లయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు






**సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 4 :** ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు పుట్టల అనిల్ మాట్లాడుతూ చాలామంది పేద ప్రజలు వివిధ కంటి సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా లేకపోవడంతో ఆసుపత్రుల చుట్టూ తిరగలేక ఇబ్బంది పడుతుండడంతో తక్షణమే వైద్యులతో మాట్లాడి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని చాలామంది వృద్ధులు మరియు కంటి సమస్యలు ఉన్నవారు చాలామంది పాల్గొని వారి యొక్క సమస్యలను పరీక్షించుకున్నారు అని అన్నారు వైద్య శిబిరం అనంతరం కమిటీ సభ్యులు వైద్యులని సన్మానించారు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గ్రామంలోని ప్రజలు అంబేద్కర్ కమిటీ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ మాజీ అధ్యక్షుడు పందిరి రవి, దైద పిచ్చయ్య, పుట్టల లక్ష్మణ్, పుట్టల రేవంత్ కుమార్, పగడాల శ్రీను, పగడాల రామకృష్ణ, ఒంటెపాక వంశీ, ఊరి పెద్దమనుషులు దైద భూషణం, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, మరియు వైద్య బృందం పాల్గొన్నారు

## చిత్రలేఖనం పోటీలలో ట్రినిటి విద్యార్థుల ప్రతిభ




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఆగస్ట్4:**సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్, లతా రాజా ఫౌండేషన్ సంయుక్తంగా జూలై 14న నిర్వహించిన" స్థిర చిత్త పెయింటింగ్ " పోటీలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ట్రినిటీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సబ్ జూనియర్ సీనియర్ కేటగిరీలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో చౌటుప్పల్ ట్రినిటీ హైస్కూల్ నుంచి పల్లపు రష్మిక (3వ తరగతి) ప్రోత్సాహక బహుమతి, జూనియర్ కేటగిరీలో పందిరి శ్వేత (5వ తరగతి) ప్రతిభ కనబరిచి, బహుమతులకు ఎంపికయ్యారు. సికింద్రాబాద్ లోని మహేంద్ర హిల్స్ నందలి మహాబోధి బుద్ధ విహార్ లో సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్ సత్యవోలు రాంబాబు ఆధ్వర్యంలో శనివారం రాత్రి బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఆంజనేయ రెడ్డి, బౌద్ధ గురువు లతా రాజా ఫౌండేషన్ నిర్వాకులు కేకే రాజా, డాక్టర్ దేవరపల్లి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ బహుమతులు సబ్ జూనియర్ కేటగిరి, సీనియర్ కేటగిరీగా విభజించి 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు. సబ్ జూనియర్ కేటగిరీలో చిత్రలేఖన న్యాయ నిర్ణేతలుగా అరుణ్ కుమార్, రత్నం, ఎల్. రవికాంత్, సుధాకర్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల, డైరెక్టర్,ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, స్కూల్ తరపున అధిక సంఖ్య లో విద్యార్థులను చిత్రలేఖన పోటీలకు పంపినందుకు కెవిబి కృష్ణారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలకు నగరంలోని 50స్కూల్స్ నుంచి 1,200మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారన్నారు. విద్యార్థులతో పాటు స్కూలుకు కూడా అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. చిత్రలేఖనంలో పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం చిత్రలేఖన పోటీలో గెలుపొందిన విద్యార్థులు పల్లపు రష్మిక, పందిరి శ్వేత లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం....



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 04:**అమావాస్య సందర్భంగా ఆలేరు కనకదుర్గాదేవి ఆలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున అమావాస్య అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని సేవించారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ కొలుపుల హరినాథ్ ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సారాబు సంతోష్ కుమార్ జిల్లా కోశాధికారి తోట ప్రశాంత్ యువజన విభాగం నాయకుడు సంతోష్ కుమార్ మరియు బచ్చు మణికంఠ మరియు చోల్లేటి నాగయ్య గార్లపాటి శ్రీను మంచన మల్లేష్ పాల్గొన్నారు..

## సాగర్ నుండి మండల కేంద్రానికి చేరుకున్న కృష్ణ నీరు అధ్వానంగా ఉన్న తూముల క్రింద కాలువలు మరియు లిఫ్టులు



**సీకే న్యూస్ వేములపల్లి ఆగస్టు 4 :** ఎగువ నుండి వస్తున్న వరదతో కృష్ణా బేసిన్ లో ఉన్నటువంటి శ్రీశైలం నిండుకుండలా తయారై అక్కడినుండి నాలుగు లక్షల క్యూసెక్కులకు పైగా వరదనీరు నాగార్జునసాగర్ కి వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు సామర్థ్యం వేగంగా నిండుతునడంతో శనివారం రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎడమ కాలవకు నీటి విడుదల చేయడంతో ఆదివారం ఉదయం నీరు మండల ప్రాంతానికి చేరుకున్నాయి. ఇదిలా ఉండగా కెనాల్ కింద ఉన్నటువంటి లిఫ్టులు మరియు తూముల కింద కాలువలు అధ్వానంగా తయారయ్యాయి, వీటిపై ప్రభుత్వం ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోకపోవడంతో కాలువలలో గడ్డి ఏపుగా పెరిగి నీరు కింది పొలాలకు అందడం కూడా కష్టంగా మారింది కొన్ని ప్రాంతాలలో రైతులే తన సొంత ఖర్చులతో కాలువ పూడికలు తీయించుకుంటున్నారు దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి కాలువలు మరియు లిఫ్టులు మరమ్మత్తులు చేయించాలని రైతులు కోరుకుంటున్నారు

## జే.ఎం.జే పాఠశాలలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం







**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 04:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవం ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ అనిస్ హాజరయ్యారు. ఇలాంటి ప్రోగ్రామ్స్ స్కూల్లో ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో లీడర్షిప్ క్వాలిటీస్ పెరుగుతాయని పాఠశాల వయసు నుంచే ఇతరులకు సహాయం చేయాలి మంచి చేయాలని ఆలోచన అలబడుతుందని అన్నారు. స్కూల్ ఎలక్షన్స్ నిర్వహించిన వలన విద్యార్థులకు ఎలక్షన్ల పై అవగాహన ఏర్పడుతుందని అన్నారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల మార్చి ఫస్ట్,సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటాం

- బీఆర్ఎస్ కార్యకర్త ను పరామర్శించిన రాష్ట్ర నాయకులు ఆర్ఎస్పి
- సమాచారం అడిగి తెలుసుకుంటున్న ఆర్ఎస్పీ
- కుటుంబ సభ్యులకు ధైర్యం నింపిన ఆర్ఎస్పి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్



**సీకే న్యూస్,ప్రతినిధి,కొల్లాపూర్:**
పెంట్లవెల్లి మండల కేంద్రం లోనీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తిని వెంకటేష్ కుమారుడు సునీల్ గత 10 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్, మెహిదిపట్నం ప్రీమియర్ హాస్పిటల్' లో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ ఆదివారం బాధితుడిని పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను తెలుసుకొని అతడినీ మనోధైర్యం కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్యకర్తలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని ధైర్యంగా ఉండాలని వారు తెలిపారు మరి అదే విధంగా బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ప్రజాప్రతినిధులు పెంట్లవెల్లి మండల మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెండ్ షిప్ డే వేడుకలు



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 04:**ఆలేరు వాసవి పరపతి సంగమ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్ డే సందర్భంగా స్థానిక పద్మావతి ఫంక్షన్ హాల్ లో వాసవి పరపతి సంఘం సభ్యులు అందరూ కలిసి ఫ్రెండ్ షిప్ డే కేక్ కట్ చేసి ఫ్రెండ్ షిప్ డే వేడుకలు ఆదివారం రోజున ఆనందంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్ కోశాధికారి కస్తూరి వెంకటేష్ ఉపాధ్యక్షులు సముద్రాల రవి జిలలు శ్రీను.సభ్యులు నాగబాండి నాగేందర్. బెలదే సంతోష్. కస్తూరి శ్రీను. బుక్కల శ్రీను.కొత్త విరేషం చందా నర్సింహులు. చాడ శేషణ పాల్గొన్నారు..

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 04,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆషాడమాసం చివరి ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్న ప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించు కొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించినారు.

# పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 14 వాలీబాల్ టీంలు.

- ఫైనల్లో కడేకల్ టీం తో హెూరాహెూరీ పోరు.
- కృష్ణాపురం టీం విజయం.




**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ లో భాగంగా ఆదివారం వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాలీబాల్ పోటీలను ప్రారంభించబడ్డాయి.

పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటి వంటి వివిధ గ్రామాల నుండి 14 వాలీబాల్ టీమ్స్ పాల్గొన్నారు. .ఫైనల్ మ్యాచ్ లో కడేకల్ టీమ్ మరియు కృష్ణాపురం టీమ్లు పోటీపడగ , హెూరాహెూరీ పోరులో కృష్ణాపురం టీం విజయం సాధించాయి. గ్రామీణ యువత చెడు అలవాట్లు, మాదక ద్రవ్యాలు వైపు వెళ్లకుండా వారికీ ,శారీరక దృఢత్వం, మరియు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడాల వైపు మారాలనే సద్దుశ్యంతో, వాలీబాల్ టోర్నీ లు నిర్వహిస్తున్నామని ఏస్ఐ జి. క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. టోర్నమెంట్ కు ముందు క్రీడాకారులు మరియు యువతతోడ్రగ్స్ నిర్మూలిద్దాం, -డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం,అనే పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది . యువత రోడ్లపైన వేగంగా వాహనాలు నడుప కూడదు అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్.ఐ జి. కృష్ణ ప్రసాద్,
పోలీస్ స్టేషన్ సిబ్బంది,పిఇటీలు కుంజా తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వరద బాధితులకు అండగా నిలవాలి....

- సిపిఐఎం ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు సహాయాన్నిధి సేకరణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 04,**ప్రకృతి అందాలకు నిలయమైన కేరళ రాష్ట్రం ఇటీవల వరదలతో అతలాకుతలమై ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా ఎంతోమంది గూడు నీడ లేక నిర్వాసితులైన నేపథ్యంలో దేశంలోనే అత్యంత ఆహ్లాదకరమైన అందమైన పర్యటక ప్రదేశం గా పిలవబడే కేరళ రాష్ట్రాన్ని అక్కడ ఉన్న ప్రజలను ఆదుకొని అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేరళ సహాయ నిధిని వసూలు చేశారు. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన అండగా నిలబడే తత్వం భద్రాచలం ప్రజలకు ఉందని గతంలో కూడా అనేకసార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అక్కడి ప్రజలకు భద్రాచలం ప్రజలు అండదండలుగా నిలిచారని మచ్చ గుర్తు చేశారు. ఊహించని ప్రకృతి వైపరీత్యంతో కేరళ రాష్ట్రం అనేకమంది ప్రాణాలను పోవటమే కాకుండా ఎంతో మంది ఆస్తులు కోల్పోయి నిర్వాసితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. వరదలు వచ్చిన వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రజలను ఆదుకునేందుకు సర్వశక్తులను వడ్డీ శ్రమిస్తుందని అక్కడి సామాన్య ప్రజల నుండి రాష్ట్ర మంత్రులు దాకా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు కేరళ సహాయ నిధిని సేకరించి అ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నామని ఇప్పటికే పట్టణంలోని భగవాన్ స్వీట్స్ అధినేత జివిస్ శంకర్రావు లాంటి ఎంతోమంది ప్రముఖులు తమ విరాళాన్ని నేరుగా కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారని అభినందించారు. పట్టణంలోని ప్రజలు కేరళ రాష్ట్రానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి పట్టణ నాయకులు నాగరాజు లక్ష్మణ్ భూపేందర్ కనక శ్రీ ఆది శ్రీను పోసి కాకా రమణ తదితరులు పాల్గొన్నారు

# మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

150 సంవత్సరాలు అయిన సందర్భంగా 1987-1988 పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండల మొగిలిగిద్ద ఉన్నంత పాఠశాల ప్రారంభమై 150 సంవత్సరాలు అయిన సందర్బంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగిలిగిద్ద 1987-1988 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 36 ఏళ్ల తరువాత 80 మంది పూర్వ విద్యార్థులు ఒక్కచోట కలుసుకున్నారు.ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషించారు. పాత స్నేహితులు ఎక్కడో ఒకచోట కలిస్తే ఆ సంతోషం ఎంతో మధురమైనది. అలాంటిది ఎప్పుడో చదువుకుని చాలా ఏళ్ల తర్వాత కలిస్తే ఆ సంతోషానికి అవధులు ఉండవు. విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరు కనుకనే పూర్వ విద్యార్థులందరూ ఉన్నత పదవుల్లో ఉన్నారని కొనియాడారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. తమ ఆశీస్సులతో విద్యార్థులందరూ ఉన్నత స్థాయిలను అధిరోహించి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని అధ్యాపకులు ఆకాంక్షించారు.అదేవిధంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డిని అందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయుల బృందం మదన్మోహన్ రెడ్డి,జగపతిరావు,పుల్లయ్య,
లక్ష్మారెడ్డి,శివ నాగయ్య,వీరభద్రప్ప,రాములు పూర్వ విద్యార్థులు మల్లేష్,
బాల్ రాజ్,నరసింహులు,పుల్లయ్య,
జమీల్, రవీందర్ రెడ్డి,రహమూద్,రామస్వామి, వేంకట్ రెడ్డి,బాబయ్య, శ్రీను,
ఫని కుమార్ పూర్వ మహిళలు విద్యార్థులు శ్రీలత, శోభ, లక్ష్మి,అలివేలు, అరుణ్, విజయ్ పూర్వ విద్యార్థులందరూ మరియు వాళ్ళు ఫ్యామిలీ, పిల్లలు తదితరులు అందరు పాల్గొన్నారు.

# అందరికీ చౌడేశ్వరి మాత ఆశీస్సులు ఉండాలి

- ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు ఆగస్టు04 (సీ కే న్యూస్)**అందరికీ చౌడేశ్వరి మాత ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆకాంక్షించారు.పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ఆదివారం చౌడేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజక వర్గంలోని ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని,వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిపించాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు.ఈనాటి సాంకేతిక జీవనంలో మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక చింతన మనిషికి ఎంతో అవసరమని అన్నారు.ప్రశాంత వాతావరణంలో కొలువైన అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించి ఆశీస్సులు పొందాలని ఆయన ప్రజలకు సూచించారు.తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్,రంగాపురం రాంచంద్రారెడ్డి,సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,యాపర్ల రాంరెడ్డి,మల్లేష్,నరసింహ్మ,వెంకట రమణ,సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,దారపోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారులను బొక్కలో వేయండి

- రైతుల భూములను ఆక్రమించుకునే వారిని వదలొద్దు
- ఎంతటివారైనా చట్టరీత్యా చర్యలు తీసుకొండి
- గంజాయి విక్రయాలపైనా ఉక్కు పాదం మోపండి
- సీపీ సునీల్ దత్ కు మంత్రి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు



**సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి :** రైతుల భూములు ఆక్రమించుకుంటూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న కబ్జాదారులను బొక్కలో వేయాలని... వారు ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలకు పూనుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాలు జారీచేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో ఖమ్మం సీపీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు సంబంధించిన పలు అంశాలపై వారిరువురు చర్చించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టిస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నా వారిపై దృష్టి సారించాలని సీపీకి సూచించారు. కొంతమంది ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించారని వారిని కూడా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయాలు.. వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. వారిపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. గంజాయి మూలంగా యువత పెడదోవ పడతున్నారని దీ

# సోమవారం జరిగే ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 04,**సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో జిల్లా అధికారులు అందరూ పాల్గొననున్నారు. కావున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కాబట్టి అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని కలెక్టర్ పేర్కొన్నారు.



# జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోండి

- జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞం
- ఆగస్టు 5 నేటితో ముగియనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఇప్పటివరకు నమోదు చేసుకోని లేక రెన్యువల్ చేసుకోనివారు త్వరగా రిజిష్టర్ చేసుకోండి
- జన సేన జిల్లా కమిటీ సభ్యులు సాయి కృష్ణ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గం ప్రతినిధి ఆగష్టు 04,** తెలంగాణలో జనసేన కోసం పనిచేసే ప్రతి కార్యకర్త భద్రతను దృష్టిలో ఉంచుకొని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారని నాలుగో విడత సభ్యత్వ నమోదు కార్యక్రమం జులై 18 నుంచి 28 వరకు కానీ ఆగస్టు 5 వరకు పొడిగించారు.దీని ద్వారా 5 లక్షల ప్రమాద భీమా మరియు 50 వేల రూపాయల వరకు గాయపడిన వారకి అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున జనసేన కార్యకర్తలు,వీరమహిళలు,పవణ్కళ్యాణ్ గారి అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జనసేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యులు ధరవాత్ సాయి కృష్ణ నాయక్ తెలిపారు

# జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులకు మంత్రి పొంగులేటి నివాళి



తల్లాడ ఆగష్టు 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :తల్లాడ: ఇటీవల అనారోగ్యంతో సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రాణాలొదలగా.. అది తట్టుకోలేక ఆయన సతీమణి ప్రేమలత హఠాన్మరణం చెందడంతో.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం బిల్లుపాడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఘన నివాళులర్పించారు. ఆ దంపతుల చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తూ.. తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి.. ధైర్యం చెప్పారు.

నారాయణపురం గ్రామంలో..: రెడ్డెం వీర నరసింహారెడ్డి నివాసానికి వెళ్లి.. ఆయన చిత్రపటం వద్ద మంత్రి పొంగులేటి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మట్టా దయానంద్, తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు రఘుపతి రెడ్డి, కాప సుధాకర్, రాయల రాము, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, యేర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, జనార్ధన్ రెడ్డి, తూము వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప సర్పంచ్ నేతృత్వంలో...

బాలపేట గ్రామంలో కృష్ణ మాదిగకు పాలాభిషేకం...



తల్లాడ ఆగస్ట్ 04, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ .....

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పూర్ణకంటి వెంకటేశ్వరరావు నేతృత్వంలో మహాజననేత మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేశారు...

ఇటీవల ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ మందకృష్ణ మాదిగ కృషిని స్మరిస్తూ స్థానిక మాదిగ విద్యార్థులతో కలిసి ఆదివారం ఆయన పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు దళితుల్లో నూటికి నూరు శాతం వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా ఎస్సి కులాలలో ఉన్న 59 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు అంతేకాకుండా ఇటువంటి మహోత్తర కార్యక్రమాన్ని మంద కృష్ణ మాదిగ ఒక మహాయజ్ఞం లా చేపట్టి నేడు అన్ని కులాలకు ఆరాధ్యుడయ్యాడని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు ఈ ఎస్సీ వర్గీకరణ అంశంపై గత 30 సంవత్సరాలుగా కృష్ణ మాదిగ ఎన్నో బాధలు, అడ్డంకులు,విమర్శలు, వచ్చిన తట్టుకొని జాతి భవిష్యత్తు నాకు ముఖ్యమని, నా జాతిని అన్ని రంగాలలో ముందు ఉంచాలంటే నాకు వర్గీకరణే శరణ్యమని ఆయనకు వచ్చిన అవకాశాలను వదులుకొని అవమానాలను భరించి నేడు జాతికి ఒక విలువైన వరాన్ని అందజేశాడని ఆయన శ్రమ ఫలితమే ఈరోజు ఈ కార్యము సిద్ధించిందని భవిష్యత్తులో కృష్ణ మాదిగ ఆలోచనలకు,ఆశయాలకు అందరం తోడుండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు అనంతరం స్వీట్లు పంచి ఒకరికొకరు సంతోషాన్ని వ్యక్తపరిచారు..

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆ సంఘం యువజన నాయకులు గొడ్ల రాంబాబు,తాటి నాగరాజు, పూర్ణ కంటి మహేష్,తాటి కార్తీక్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా



సి కె న్యూస్ చేగుంట 05 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )

మెదక్ జిల్లా చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం ను పురస్కరించుకుని చేగుంటలో లయన్స్ సభ్యులందరు ఒకచోట కలుసుకొని, ఒకరికొకరు హ్యాపీ ఫ్రెండ్ షిప్ డే అని చెప్పుకుంటూ ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టుకున్నారు,లయన్స్ సభ్యులు మరియు పాస్ట్ ప్రెసిడెంట్ స్వర్గం సిద్దిరాములు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందరం ఒకచోటుకు చేరుకొని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ స్నేహితుల బ్యాండ్ ను కట్టుకుంటామని,స్నేహాన్ని కన్నా మిన్న లోకన ఏది లేదని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా చెర్ పెర్సన్స్ ద్యావ లింగమూర్తి, ఆకుల సుఖేందర్, క్లబ్ సెక్రెటరీ రాజనకు రామచంద్రం, ట్రేసరర్ న్యాలపల్లి సత్తిష్, పాస్ట్ ప్రెసిడెంట్లు వర్గంటి నాగరాజు,స్వర్గం సిద్దిరాములు,దాసోజు వీరబ్రహ్మం,చౌడం నర్సింలు, గార్ధస్ మనోహర్ రావు,ఆకుల సంజీవ్,పులబోయిన నాగరాజు,శంబుని శ్రీనివాస్,బోగ రాజు, సూర్యప్రకాష్, గొట్టాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూము వీరభద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయబాబు




తల్లాడ ఆగష్టు 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్

గంగాదేవపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు మాతృమూర్తి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయబాబు ఆదివారం తుము వీరభద్రరావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తూము వీరభద్ర రావు

మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జనజాతర లాగా మారిన బొగత జలపాతం



● ఆదివారం సెలవు దినం కావడంతో వేలాదిమంది సందర్శన.





సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో అనేక జలపాతాలు భారీ వర్షాలు కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తుండతో ఆదివారం అనేక ప్రాంతాల నుండి, జిల్లా ల పట్టణాల నుండి, పర్యటకులు వందలు, వేల సంఖ్యలో జలపాతాలు తిలకించేందుకు రావటంతో అడవుల్లో సందడి నెలకొంది. వాజేడు మండలం చీకుపల్లి జలపాతం భారీ వర్షాలతో ఉగ్రరూపం దాల్చడంతో, ప్రకృతి అందాలను తిలకించేందుకు, వాహనాలలో వందలాది మంది పర్యటకులు తరలివచ్చారు. ప్రభుత్వ అనుమతి ఉన్న జలపాతం వద్ద అటవీశాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకులు స్నానాలు కు దిగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పొంగిపొర్లుతున్న జలపాతం అందాలను కుటుంబాలతో సహా తరలివచ్చిన పర్యటకులు తమ, తమ చరవాణిల ద్వారా స్వీయ చిత్రీకరణ, ఛాయాచిత్రాలు, ప్రకృతి అందాలను బంధించారు. అలాగే మొరుమూరు జలపాతం, మహితాపురం, వీరభద్రవరం,సీతమ్మ ధార ఇంకా అనేక జలపాతాల వద్దకు పర్యాటకులు వందల సంఖ్యలో తరలి వెళ్లారు. అయితే ఈ జలపాతాల వద్దకు పర్యటకుల సందర్శించడం ప్రభుత్వ అధికారులు నిషేధించారు. అధికారుల కళ్ళు కప్పి అనేకమంది జలపాతాల వద్ద ఆదివారం ఎంజాయ్ చేశారు. ఆదివారం ఉదయం నుండి సూర్యుడు ఎండ వేడిమితో భగభగ మండుతుండగా, మధ్యాహ్నం సమయంలో అతి భారీ వర్షం కురిసింది. దీంతో పర్యటకులు గొడుగులు సైతం ఎగిరిపోగా, తడిసి ముద్దయ్యారు.

# పూర్వ విద్యార్థి స్నేహితుల శ్రమదానం.

స్నేహితుల దినోత్సవ సందర్భంగా...



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. స్నేహితుల దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ,ఓల్డ్ యు.పి.ఎస్ నందు పాఠశాల పూర్వ విద్యార్థులు , బాల్యస్నేహితులు పరస్పరం ఫ్రెండ్షిప్ డే రాఖీలు ధరించి, మిఠాయిలు తినిపించుకొని, పాఠశాల ప్రాంగణంలో శ్రమదానం చేశారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే ప్రాంతంలో, తరగతి గదులు పక్కనే వేలాడుతున్న, వంట చేయు కార్మికులకు, విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన చెట్టు కొమ్మలను, చెత్తను స్వయంగా తొలగించారు. పాఠశాలలో విద్యాభ్యాసన సమయంలో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో స్నేహితుల దినోత్సవ సందర్భంగా కలుసుకొని శ్రమదానం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాలలో శ్రమదానం నిర్వహించిన పూర్వ విద్యార్థులను సత్తుపల్లి మండల ఎంపీడీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు చిత్తలూరు ప్రసాద్, పాండే సుధాకర్ బాబు , పాకలపాటి మల్లికార్జున్, విష్ణువర్ధన్ సింగ్, సుజన్ రావు, నాగిరెడ్డి, అబ్రహం, రామారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే కస్తూర్బా ఎస్ఓ నీ సస్పెండ్ చేయాలి





- 25 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్
- హాస్టల్ లో నాసిరకమైన భోజనమే కారణం
- తక్షణమే ఎస్ ఓ ,వార్డెన్ , సంబంధిత అధికారులను ,సస్పెండ్ చేయాలీ
- ఉన్నత అధికారులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలి
- భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కొల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సులిగిరి తరుణ్

సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా హాస్టల్ లో ఆదివారం ఒకేసారి 25 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం చాలా దారుణమని విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాడైపోయిన, కుల్లి పోయిన, కూరగాయలను వండడం ద్వారా, ఇలాంటి పరిస్థితి ఇక్కడ చోటుచేసుకుందని ఆయన తెలిపారు పాడైపోయిన కూరగాయలు, వాటిపై ఈగలు దోమలు వాలినటువంటివి, వాటితో వంట వండడం వలన ఈ ఘటన జరిగిందని ఆయన తెలిపారు వీటికి కారణం హాస్టల్ ఎస్ ఓ నిర్లక్షమేననీ ఆయన మండిపడ్డారు అలాగే స్థానిక మంత్రి ఇలా కాలో ఇలా జరగడం చాలా ఘోరమని ఆయన మంత్రి జూపల్లి నీ విమర్శించారు అలాగే సంబంధిత హాస్టల్ ఎస్ ఓ నీ , వార్డెన్ ను , తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన అధికారులను కోరారు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదనీ వారికి నాణ్యమైన భోజనం అందించకుండా నాసిరకమైనా భోజనం పెట్టడం వలనే ఈ సమస్య ఏర్పడిందనీ ఆయన అధికారులపై ,ఎస్ ఓ, హాస్టల్ వార్డెన్, పై సీరియస్ అయ్యారు తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలనీ ఆయన కోరారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## వర్షాకాలం.. ఫీవర్ కాలం.. ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరి..

ముసురు పట్టిందంటే ఆరోగ్యానికి ముప్పు వచ్చినట్టే.. చినుకు పడితే చిన్నపిల్లలకు తుమ్ములే. చలి. గాలి వీచిందంటే ఇంటింటా వైరల్ ఫీవర్లే, ఈ ఫీవర్ ఫియర్ చిన్న పిల్లల తల్లిదండ్రులకు ఈ సీజన్లో తప్పేది కాదు. ఈ సీజన్ ను సేఫ్ గా దాటాలంటే పేరెంట్స్? ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. . .

కొంతమందికి వాతావరణం చల్లగా మారిన రెండో రోజే దగ్గు మొదలవుతుంది. ఈ దగ్గు వారం రోజులు అయినా తగ్గకపోతే చాలా ఆరోగ్య పరంగా చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉంటుంది. వైరస్, బాక్టీరియా వ్యాప్తి చెందడానికి తడి వాతావరణం ఎక్కువ అనుకూలంగా ఉంటుంది. చిన్న పిల్లలు ఉన్న వాళ్లు ఇంటిలో చల్లగాలి రాకుండా జాగ్రత్తపడాలి. వర్షాకాలం దోమలు ఎక్కువగా ఉండే సీజన్ వాటి నుంచి తప్పించుకునేందుకు ఫ్యాన్ ఎక్కువ స్పీడ్ పెడితే.. పిల్లలు దగ్గు, జలుబుతో ఇబ్బంది పడతారు అప్పుడు వాళ్లకు చల్లని వాతావరణం పడదని గుర్తించాలి. ఫ్యాన్? ను తక్కువ స్పీడ్? లోనే పెట్టాలి. పిల్లలకు పొడి దుస్తులు వేయాలి వాతావరణం బాగా చల్లగా ఉన్న రోజుల్లో గది వాతావరణం వెచ్చగా ఉంచేందుకు ప్రయత్నించాలి. వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాళ్లూ చేతులు శుభ్రం చేసుకోవడం అలవాటు చేయాలి. పెద్దవాళ్లు కూడా ఇది పాటించాలి. ఇలా చేస్తూ తరచూ జలుబు, దగ్గుతో బాధపడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. చల్లని వాతాచరణం ఉన్నప్పుడు తీపి పదార్థాలు (బిస్కెట్లు, చాక్లెట్లు) ఇవ్వొద్దు. ఇలా చేస్తే దగ్గు రాదు. ఇలాంటి సమస్యలతో బాధపడే వాళ్లు తొందరగా కోలుకుంటారు.. అయినా కొంతమంది పిల్లలు దగ్గు తీవ్రంగా లేకపోయినా కానీ తినేటప్పుడు ఇబ్బంది పడతారు. అలాంటి వారు ఫుడ్? విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. దగ్గుతో ఇబ్బంది పడే పిల్లలకు మింగడం కూడా ఇబ్బందిగానే ఉంటుంది. వర్షాకాలం సీజన్లో తియ్యగా పుల్లగా ఉన్న ఆహారం. ఇవ్వకూడదు.. వాళ్లు మింగడానికి ఇబ్బంది పడుతున్నారనిపిస్తే సాఫ్ట్ ఉన్న ఫుడ్ ఇవ్వాలి. ఎక్కువగా లిక్విడ్ ఫుడ్ ఇవ్వడానికి ప్రయత్నించాలి. ఇవి బాగానే ఉంటారు. పిల్లలకు, సమస్య పోయేంత వరకు పెద్దవాళ్లకు, పిల్లలకే వేరువేరుగా వంట చేయాలి.కొంతమంది పేరంట్స్? పిల్లలకు జ్వరం వస్తే స్నానం చేయించరు. కాని వేడి నీటితో స్నానం చేయించాలి. జ్వరం వస్తే స్నానం చేయించాలి. కాని ఎక్కువ సేపు స్నానం చేయించకూడదు స్నానం చేయిస్తే పిల్లలు కొంచెం యాక్టివ్ ఉంటారు. మంచిగా నిద్రపోతారు. తొందరగా కోలుకునే అవకాశం ఉంటుంది. జ్వరంతో బాధపడే పిల్లలకు రోజుకు ఒకసారి స్నానం చేయించాలి. .

పిల్లలకు జ్వరం తగ్గిన కొద్ది రోజులకే వాళ్లకు ఇష్టమైన ఏదైనా ఇవ్వొచ్చు. సాధారణ జ్వరం ఉన్నప్పుడు నాన్ వెజ్ ఇవ్వకూడదు. తగ్గిన కొద్ది రోజులకు ఇవొచ్చు. నాన్ వెజ్ పెట్టడం అనేది జ్వరం ఎందుకు వచ్చిందనే విషయంపై ఆధారపడి ఉంటుంది. లివర్ డిసీజ్ ఉన్న వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ వెజ్ ఇవ్వకూడదు. వ్యాధి తీవ్రతను (లివర్ ఫెయిల్యూర్ స్టేజ్)ని బట్టి ఎన్ని రోజులు ఇవ్వకుండా ఉండాలో డాక్టర్లు చెబుతారు. నాన్ వెజ్‌ను ఆపడమే కాదు మసాలా కారం కూడా తగ్గించాలి.

జ్వరం వస్తే సాధారణంగాపారాసిటమాల్ టాబ్లెట్ ఇస్తాం. కాని అలా వేసుకున్న రెండు .. మూడు గంటలకు తగ్గి.. మరల ఓ గంట తరువాత జ్వరం వస్తుంది. అలాంటప్పుడు బ్లడ్ టెస్ట్ చేయించాలి. మలేరియా, డెంగ్యూ అని రక్త పరీక్షలో తేలితే.. దానికి సంబందించి ట్రీట్ మెంట్ తీసుకోవాలి. వైద్యుల సలహా మేరకు పారాసిట్ మాల్ తోపాటు యాంటీబయాటిక్స్ వాడాల్సి ఉంటుంది.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

## చేపలు, కోడిగుడ్లు మంచివి

## క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

## వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# చిట్టి గౌనులో సుహానా హొయలు



**హైదరాబాద్ పెన్ పవర్:** జోయా అక్తర్ 'ది ఆర్చీస్' నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగుకి రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇందులో నటించిన నటవారసులు సుహానాఖాన్- ఖుషీ కపూర్-అగస్త్య నందా తదితరులు ప్రమోషన్స్ అదరగొడుతున్నారు. ఇప్పటికే సుహానా ఖాన్ వరుస ఫోటోషూట్లు అంతర్జాలాన్ని హీటెక్కిస్తున్నాయి. ఖాన్ డాటర్ ఇంటర్వ్యూల్లో ఎంతో తెలివిగా మాట్లాడుతోంది. ఆలియా భట్ లాంటి ఇమేజ్ ఉన్న స్టార్ ని పొగిడేసి మీడియా అటెన్షన్ ని తనవైపునకు తిప్పేసుకుంది. రకరకాల కారణాలతో ది ఆర్చీస్ కి ప్రమోషన్ తగ్గకుండా చేయడంలో సుహానా పెద్ద సక్సెసైంది.

ఇంతలోనే ఇప్పుడు సుహానా కొత్త ఫోటోషూట్ హాట్ టాపిక్ గా మారింది. డార్క్ నేవీ బ్లూ మిడ్డీలో సుహానా అమాంతం హీట్ పెంచేసింది. చిట్టి గౌనులో సుహానా థై సొగసుల ఎలివేషన్ యువతరంలో చర్చగా మారింది. ది ఆర్చీస్ లో తన పాత్ర ప్రవర్తనకు తగ్గట్టుగానే, విభిన్నమైన టీనేజ్ టెంప్టేషన్ దుస్తులను ఫోటోషూట్ల కోసం సుహానా ఎంపిక చేసుకుంటోంది. గ్లామర్ ఎలివేషన్ కి ఆస్కారం ఉన్న అల్ట్రా మోడ్రన్ ఔట్ ఫిట్ లోను సుహానా ఎంతో సౌకర్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే తండ్రికి తగ్గ తనయగా గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో నెమ్మదిగా ఎలా దూసుకెళ్లాలో నేర్చేసుకుంటోంది. ప్రస్తుతం సుహానా మిడీ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. జోయా అక్తర్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న సుహానా ఖాన్, వేదంగ్ రైనా, ఖుషీ కపూర్, అగస్త్య నందా, డాట్, యువరాజ్ మెండా, మిహిర్ అహుజా ఇటీవల ప్రమోషన్స్ కోసం ఎటువంటి అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఈ యువతరం నటీనటులు సోషల్ మీడియాల్లో ఎంతో యాక్టివ్ గా ప్రమోషన్స్ సాగిస్తున్నారు. టీవీ చానెళ్ల లైవ్ లు, న్యూస్ పేపర్ల ఇంటర్వ్యూలకు అనుకూలంగా ఉన్నారు. ఇక ది ఆర్చీస్ తోనే సుహానా ఖాన్, వేదాంత్ గాయకులుగా అరంగేట్రం చేయడం చర్చనీయాంశంగా మారింది.

### అతడితో ప్రేమలో పడిందా?

ది ఆర్చీస్ నెట్ ఫ్లిక్స్ సిరీస్ లో నటిస్తున్న క్రమంలో కోస్టార్ అగస్త్య నందాతో ఖాన్ డాటర్ సుహానా ఖాన్ ఎంతో సన్నిహితంగా మెలగడం రకరకాల చర్చలకు తావిచ్చింది. అగస్త్య-సుహానా జంట ప్రేమించుకుంటున్నారని ఇద్దరూ ఒకరిని విడికి ఒకరు ఉండలేకపోతున్నారని, ఈ ఇద్దరి ప్రేమాయణం ఇంట్లో కూడా తెలుసు, కాబట్టి వారికి కూడా ఇష్టమేనని కూడా ప్రచారం సాగింది. అయితే ఈ జంట ఇతర జంటల్లానే తమ ప్రేమాయణాన్ని అంగీకరించలేదు. అలాగని తిరస్కరంచనూ లేదు.



## అక్షర గౌడ ప్రెట్టీ లుక్స్

## రుహీ సింగ్ యొక్క ఆశ్చర్యపరిచే క్లిక్‌లు



## గర్ల్‌ఫ్రెండ్ డాడీకి స్త్రీ స్వరంతో బిస్కెట్



కెరీర్ లో ఛాలెంజింగ్ రోల్స్ తో సత్తా చాటేవాడిగా ఆయుష్మాన్ ఖురానాకి పేరుంది. 2019 బ్లాక్ బస్టర్ మూవీ డ్రీమ్ గర్ల్ నటుడిగా అతడిలోని విలక్షణతకు అద్దం పట్టింది. ఈ సినిమా ఆయుష్మాన్ కెరీర్ కి బిగ్ బ్రేక్ ని ఇచ్చిన సంగతి తెలిసిందే. నిజానికి రేడియో జాకీ(ఉద్యోగం)గా స్త్రీ వాయిస్ ని అనుకరించే ప్రతిభావంతుడిగా డ్రీమ్ గర్ల్ లో అతడి పనితనం గొప్పగా వర్కవుటైంది. ఇందులో స్త్రీ పాత్రకు అమ్మాయి స్వరాన్ని అందించి వేవ్స్ క్రియేట్ చేసాడు. మగ కాలర్‌లను ఆకర్షించడానికి మహిళా కాలర్ గా అతడి అభినివేశం ప్రేక్షకులను విస్మయానికి గురి చేసింది. ఈ సినిమాని వీక్షించేందుకు యువతరంతో పాటు ఫ్యామిలీ ఆడియెన్ పోటీపడ్డారంటే దానికి కారణం ఆయుష్మాన్ అద్భుత నటన. అందుకే డ్రీమ్ గర్ల్ మ్యాజిక్ ని మరోసారి రిపీట్ చేసేందుకు ఇప్పుడు సీక్వెల్ తో అతడు బరిలో దిగుతున్న సంగతి తెలిసిందే. మాతృకలో పూజా (ఆయుష్మాన్) పాత్రకు ప్రాణం పోసిన ఏకైక స్వరాన్ని ఎలా సంపాదించాడో ఆయుష్మాన్ ఇటీవల బహిర్గతం చేసాడు. ప్రియురాలి తండ్రి నుంచి తప్పించుకోవడానికి ఒక స్త్రీ స్వరాన్ని అనుకరించానని అతడు ఇప్పుడు మరోసారి గుర్తు చేసుకున్నాడు. నేను ఆ సమయంలో ప్రియురాలికి స్నేహితురాలిగా నటించాల్సి ఉంది.. లేడీ వాయిస్ లో మాట్లాడాలి. డ్రీమ్ గర్ల్ గా మారడం కోసం చాలా ప్రాక్టీస్ చేసాను అని ఆయుష్మాన్ తెలిపాడు. "నిజానికి ఆ పాత్రలో నటించేందుకు నా రేడియో జాకీ .. థియేటర్ స్టింట్ నిజంగా నాకు బాగా సహాయపడింది. ముఖ్యంగా ఈ చిత్రంలో నేను రేడియో స్టేషన్‌లో పనిచేస్తున్నప్పుడు ఒక మహిళగా ప్రాంక్ కాల్స్ చేసాను. అంతేకాదు.. నేను నా మొదటి స్నేహితురాలికి కాల్ చేస్తుంటాను.. ఆమె తండ్రి ల్యాండ్‌లైన్ లో టచ్ లోకి వస్తే నేను వెంటనే ఆమె స్నేహితురాలిగా నటిస్తాను.. ఆ సన్నివేశం బాగా పండింది" అంటూ డ్రీమ్ గర్ల్ సన్నివేశాన్ని అతడు గుర్తు చేసుకున్నాడు. మోస్ట్ అవైటెడ్ 2023 సీక్వెల్ 'డ్రీమ్ గర్ల్ 2' గురించి మాట్లాడుతూ.. ఈసారి సీక్వెల్లో మరింతగా కామెడీ కంటెంట్ ని పెంచే ప్రయత్నం చేశామని తెలిపాడు. డ్రీమ్ గర్ల్ 2 తొలి భాగం కంటే రెట్టింపు వినోదాన్ని అందిస్తుందని వాగ్దానం చేశాడు. ఏక్తా (కపూర్) నేను మునుపటి భాగం కంటే సీక్వెల్ ఎంతో సరదాగా ఉండాలని కోరుకున్నాం. మేం అనుకున్నది చేయగలిగామని భావిస్తున్నాను. ఇది నిజానికి వెర్షన్ 2.0....డబుల్ ఫన్ ని ఇస్తుంది! అని తెలిపాడు. ఇటీవల విడుదలైన డ్రీమ్ గర్ల్ 2 ట్రైలర్ ఆద్యంతం హాస్యభరితమైన డైలాగ్‌లు ఆసక్తికర ట్విస్ట్‌లతో నవ్వులు పూయించే సినిమా ఇదని స్పష్టతనిచ్చింది. ఈ చిత్రం మ్యూజిక్ ఆల్బమ్ నుండి 'దిల్ కా టెలిఫోన్ 2.0' పేరుతో మొదటి ట్రాక్ విడుదల కాగా.. ఇది అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచింది.